జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

వరంగల్ | శనివారం 11 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 153 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35559

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ప్రపంచ జనాభా దినోత్సవం, సూర్యోదయం: 5:33 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 2:59 । చంద్రాస్తమయం: 3:29 , తిథి: బహుళ ద్వాదశి రా. 11:24 వరకు, తదుపరి త్రయోదశి నక్షత్రం: కృత్తిక ఉ. 8:40 వరకు, తదుపరి రోహిణి, యోగం: గండ రా. 11:06 వరకు, తదుపరి వృద్ధి కరణం: కౌలవ మ. 12:35 వరకు, తదుపరి తైతుల రా. 11:24 వరకు, తదుపరి గరజి

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆస్తిపన్ను అసెస్‌మెంట్లపై డిజిటల్ సర్వేకు చర్యలు



ఆస్తిపన్ను మదింపులో ఆస్తుల తప్పుడు కొలతలకు ఇకపై అడ్డుకట్ట పడనుంది. ఇంటి నంబర్లు లేని భవనాలకు పన్ను మదింపు, గ్రేటర్ వరంగల్ పరిధిలో ఇంటి నంబర్ల వివరాలను క్రమపద్ధతిలో పెట్టేందుకు భౌగోళిక సమాచార వ్యవస్థ (జియో గ్రాఫికల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్) ఆధారంగా త్రీడీ డిజిటల్ సర్వే చేపడతారు. అమృత్ 2.0 పథకం ద్వారా వరంగల్ మహా నగరపాలక సంస్థకు రూ.10 కోట్లు కేటాయించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్‌మెంట్ల మ్యాపింగ్ డ్రోన్ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తారు. ఈ పనులను టెండర్ పద్ధతిలో ప్రైవేటు సంస్థకు అప్పగిస్తారు.

**సమగ్ర వివరాలు అందుబాటులోకి..**

నగర పరిధిలో ప్రతి నిర్మాణానికి ఆస్తిపన్ను మదింపు చేస్తారు. జీఐఎస్ త్రీడీ డిజిటల్ సర్వే ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పడతారు. మూడు, నాలుగు నెలల్లో సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

కార్పొరేషన్ లెక్కల ప్రకారం.. నగరంలోని 66 డివిజన్లలో 2.80 లక్షలకు పైగా ఆస్తిపన్ను అసెస్‌మెంట్లు ఉన్నాయి.

**ప్రయోజనాలివీ..**

జీఐఎస్ త్రీడీ డిజిటల్ సర్వేతో వరంగల్ మహానగరపాలక సంస్థ ఆస్తిపన్ను ద్వారా ఆదాయం పెరగనుంది. తప్పుడు కొలతలు, అదనపు అంతస్తుల లెక్కలు తేలుతాయి.

డ్రోన్ సాయంతో ప్రతి భవనం కొలతలు సేకరిస్తారు. పెంకుటిల్లు, ఆర్‌సీసీ భవనాలు, ఎన్ని అంతస్తులు ఉన్నాయి, విస్తీర్ణం తదితర అంశాలు సేకరిస్తారు. తప్పుడు కొలతలు ఉంటే సవరిస్తారు.

రెవెన్యూ వార్డు, బ్లాకుల వివరాలు, ఇంటి నంబర్లను క్రమసంఖ్య ప్రకారం కేటాయిస్తారు. దీంతో చిరునామా వెంటనే తెలిసిపోతుంది.

నగరంలో 66 డివిజన్లలోని ఖాళీ స్థలాల వివరాలను సేకరిస్తారు. ప్రతి స్థలానికి వీఎల్‌టీ నంబరు కేటాయించి, పన్ను వసూలు చేస్తారు. దీంతో కొంతవరకైనా స్థలాల గొడవలు పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయి.

ఆస్తిపన్ను మదింపు లేని అనధికార భవనాల సంఖ్య తేలనుంది. ప్రతి ఇంటికీ ఆస్తిపన్ను మదింపు చేసి పన్ను వసూలు చేస్తారు.

## సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

గ్రేటర్ వరంగల్‌లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అభ్యుదయ సేవా సమితి, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సెప్టిక్ ట్యాంకుల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.



## గంగా జమున తహజీబ్‌కు ప్రతీకగా హైదరాబాద్ బోనాల ఉత్సవాలు



హైదరాబాద్‌లో నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా--జమున తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, లౌకిక స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన ఆషాఢ బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.




## రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు ఇసుక లారీలను నిలుపుదల



మండలంలో రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు చర్ల ఇసుక లారీలను పూర్తిగా నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు..గత నాలుగు సంవత్సరాలుగా చర్ల, వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసమై ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి తమ లక్ష్యం అని చెప్పుకునే అధికార పార్టీ ఎమ్మెల్యే వెంకట్రావు హామీలు మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టడానికి సరిపోతుందని విమర్శించారు. రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని,ఒక్క ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకు న్నారని విమర్శించారు.రోడ్ల మరమ్మతులకు నిధులు ఎక్కడి వరకు వచ్చాయో ఎమ్మెల్యే మండల ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

**మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంకుల శుభ్రత తప్పనిసరి**

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి వెంకన్న**

**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్‌లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అభ్యుదయ సేవా సమితి, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సెప్టిక్ ట్యాంకుల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గృహం, అపార్ట్‌మెంట్, వాణిజ్య భవనంలో ఉన్న సెప్టిక్ ట్యాంకులను తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి డిస్లడ్జింగ్ చేసి శుభ్రపరచాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రక్రియను పాటించడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సెప్టిక్ ట్యాంకుల డిస్లడ్జింగ్ నిర్వహించే వాహన యజమానులు గృహాల నుంచి సేకరించిన మలిన వ్యర్థాలను రోడ్ల పక్కన, కాలువల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో పారబోయకుండా, తప్పనిసరిగా అమ్మవారిపేటలోని ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని ఆయన సూచించారు. దీంతో ప్రజారోగ్యం పరిరక్షించబడటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని పేర్కొన్నారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ స్థాయిలో గృహ యజమానులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, ప్రజలకు సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో



భాగస్వామ్యం కావాలని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వరంగల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెప్టిక్ ట్యాంక్ వాహన యజమాని బండి మానెమ్మ, ఆస్కి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌మోహన్ రెడ్డి, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరుశురాములు, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలు నెరవేర్చకపోతే దశలవారీ ఉద్యమాలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లాల ఉద్యమకారుల సంఘం**

**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని కరీమాబాద్‌లోని ఎస్కే గౌడ్ కళాభవన్‌లో మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో పలువురు పాల్గొని పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత, కమిటీలు ఏర్పాటు చేస్తూ కాలయాపన చేయడం ఉద్యమకారులను మోసగించే చర్యగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు ఏమనగా, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల గౌరవ పెన్షన్ మంజూరు చేయాలి. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కేకే కమిటీని రద్దు చేయాలి. ఉద్యమకారుడు మరణించిన పక్షంలో అతని కుటుంబ సభ్యుల్లో ఒకరికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్



వర్తింపజేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే దశలవారీగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలి. ఈ సమావేశంలో నాగవెల్లి సాంబయ్య, మేకల ఎల్లయ్య, బసికె రాజేందర్, కెంచ ఆనంద్ భాషా, బోయిన రామకృష్ణ, సోమ మధుకర్, నేల మల్లమ్మ, గుడికందోజు అనిత, బోగోజు లక్ష్మీనారాయణ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి వెటర్నరీ ఉద్యోగుల ఘన సన్మానం

**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్**

**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా వెటర్నరీ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గానికి శుక్రవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం, జిల్లా కోశాధికారి కిరణ్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, వెటర్నరీ శాఖకు చెందిన ఉద్యోగి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తమ శాఖకు గర్వకారణమని అన్నారు. అన్ని శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘంలో వివిధ బాధ్యతలు నిర్వహించిన తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులందరి సహకారంతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ, జిల్లాలోని ఉద్యోగులందరూ ఐక్యంగా పనిచేస్తూ కేంద్ర సంఘం ఇచ్చే పిలుపులకు అధిక సంఖ్యలో స్పందించి, ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేష్ మాట్లాడుతూ, తన సోదర సమానుడైన గాజె వేణుగోపాల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి గణేష్, జనగామ జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు హఫీజ్, జిల్లా కోశాధికారి, కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ పాషా, ఈసీ సభ్యుడు షికర్ మియా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల ఉపేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గంధం లక్ష్మణ్, ములుగు జిల్లా కార్యదర్శి సుదర్శన్, సిటీ కోశాధికారి శ్రీనివాస్, విజేందర్, యాదగిరి సాయి, రవికుమార్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వెటర్నరీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా జరగాలి**

**క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):**ఽగ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వొద్దని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాజీపేటలోని మార్కెట్, హనుమకొండలోని మేకలు, గొర్రెల వధశాల, హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కాజీపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హనుమకొండ వధశాలల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకుని, పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్, పనులను మరింత వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగిస్తూ రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్‌రావు, ఎంహెచ్‌వో డా. రాజేష్, ఈఈ రవికుమార్, డీఈ సారంగం, ఏఈ హరికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ ముగింపు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన నాయకులు.



**వర్ధన్నపేట, జూలై 10, ప్రజా జ్యోతి** .ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 'రైతు ఆశీర్వాద సభ' ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా చివరి విడతగా రూ.1,009 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. దీంతో కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. ఖమ్మంలో సుమారు మూడు లక్షల మంది రైతులు, మహిళల సమక్షంలో రైతు ఆశీర్వాద సభ విజయవంతంగా ముగిసిందని, ఈ సభతో వానాకాలం పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా పంపిణీ ప్రక్రియ పూర్తయిందని వివరించారు. అలాగే రైతు భరోసా చివరి విడత నిధుల విడుదలతో పాటు ఈ-పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకుడు మరుపట్ల సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలోకి గ్రామాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**రూ.2.26 కోట్ల సీసీ రోడ్ల ప్రారంభం**



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) జులై 10**, అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశ గా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని ఏలేటి రామయ్యపల్లి, జడలపేట, బౌసింగ్‌పల్లి, నైన్‌పాక, అందుకు తండా, కాల్వపల్లి, వోడితెల గ్రామాల్లో రూ.2.26 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జీవన్ రెడ్డి వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ నేత యాకాంతం విమర్శ.



**వర్ధన్నపేట, జూలై 10,ప్రజా జ్యోతి.** బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు గతంలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలకు విరుద్ధంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో యాకాంతం మాట్లాడుతూ, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, వ్యయంపై తీవ్ర విమర్శలు చేసిన జీవన్ రెడ్డి, ప్రస్తుతం అదే ప్రాజెక్టును సమర్థించేలా మాట్లాడడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని అన్నారు. రాజకీయ అవసరాలకు అనుగుణంగా అభిప్రాయాలు మార్చుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే ముందు, బీఆర్ఎస్ నాయకత్వం గతంలో తీసుకున్న నిర్ణయాలపై కూడా జీవన్ రెడ్డి స్పందించాలని యాకాంతం సవాల్ చేశారు. హరీష్ రావు, కేసీఆర్ పాత్రలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలపై బీఆర్ఎస్ నేతలు స్పందించకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని యాకాంతం అన్నారు.ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఆధారాలు లేకుండా రాజకీయ విమర్శలు చేస్తే వాటిని విశ్వసించే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మరని, భవిష్యత్తులో ప్రజల తీర్పును ఎదుర్కోవాల్సి వస్తుందని యాకాంతం హెచ్చరించారు.

# గంగా జమున తహజీబ్‌కు ప్రతీకగా హైదరాబాద్ బోనాల ఉత్సవాలు

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం






**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లో నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా--జమున తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, లౌకిక స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన ఆషాఢ బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆషాఢ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాఢ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లంగర్‌హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే బోనం సమర్పణ, తొట్టెల ఊరేగింపు, రథోత్సవం, మెట్ల పూజ తదితర కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక సదుపాయాలు, ప్రత్యేక బస్సుల ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు, సూచిక బోర్డులు, షెడ్లు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని, అనుమానితుల వివరాలతో వాల్ పోస్టర్లు ప్రదర్శిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. విద్యుత్ శాఖ వైరింగ్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, జీహెచ్ఎంసీ నిర్దేశిత గడువులో అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దైవ సేవకులైన శివసత్తులకు బోనాల సమర్పణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సహకరించాలని, భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని సంతృప్తితో తిరిగి వెళ్లేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొంటూ, భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్రం సకాలంలో వర్షాలు కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.

# రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

## వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జగన్



**లింగాల గణపురం, జులై, 10 (ప్రజాజ్యోతి):-** విద్యాశాఖ మంత్రిని నియమించాలిబందు విజయవంతంవిద్యారంగ సమస్యలు పరిష్కారానికై రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా మండలం కేంద్రంలోని అన్ని విద్యాసంస్థలను బందును విజయవంతం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బైరపాక జగన్ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4000 కుదించాలని ఆలోచన మానుకోవాలని లేకుంటే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతుల యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందించాలని మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపా త్ర మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి ప్రైవేట్ కార్పొరేట్ వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్ర చట్టం తేవాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డీఈవో , లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి జీవో నెంబర్ 789 లను రద్దు చేయాలి ఇంటర్ కళాశాలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలి అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలలో హాస్టల్స్ గ్రూపులను సొంత భవనాలను నిర్మించాలని ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ఏర్పాటు చేసి అధునాతన భవనాలు నిర్మించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని ప్రతి పాఠశాలకు కరెంట్ ఇంటర్నెట్ త్రాగునీరు వంట షెడ్లు మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలని విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి ఐసీసీ కమిటీ నిర్ణయించాలి రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి కాంగ్రెస్ విద్యా రంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలు చేసి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఉచిత లాప్టాప్ లు అందించాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్ నోట్బుక్స్ వ్యతిరే కేంద్రాలను మూసివేయాలి నూతన ఎడ్యుకేషన్ పాలసీని 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఈ బందుకు ముఖ్య డిమాండ్ అని అన్నారు వెంటనే వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు రాష్ట్రంలో విద్యార్థులందరినీ ఏకం చేసి వామపక్ష విద్యార్థి సంఘాలు అన్ని ఏకమై సీఎం క్యాంప్ ఆఫ్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఈశ్వర్, దిలీప్, కుమార్, తరుణ్, తేజ, తదితరులు పాల్గొన్నారు

# డిస్నీల్యాండ్ హైస్కూల్లో నమూనా ఎన్నికలు

## డిస్నీల్యాండ్ హై స్కూల్లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ పై అవగాహన



**దామెర, జులై 10 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామర మండలం ఓగ్లాలాపూర్ లోని డిస్నీల్యాండ్ హైస్కూల్లో నమూనా ఎన్నికలు నిర్వహించారు. శుక్రవారం డిస్నీల్యాండ్ విద్యాలయంలో ఎంతో హట్టహాసంగా విద్యా క్యాలెండర్ లో భాగంగా విద్యార్థులకు నమూనా ఎన్నికలను పాఠశాల యాజమాన్యం సలహా మేరకు సోషల్ స్టడీస్ ఉపాధ్యాయ బృందం నిర్వహించింది. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నియమావళిని ఖచ్చితంగ పాటిస్తూ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు సుమారు 850 మంది తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో మంచి క్రమశిక్షణతో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ప్రతిన బూనారు. ఈ ఎన్నికలలో బాలికల విభాగం లో స్కూల్ పుపిల్ లీడర్ గా బుద్దె శ్రీహర్ష తన సమీప అభ్యర్థి మూడు కీర్తన పై 80 ఓట్ల తేడాతో, బాలుర విభాగంలో తౌర్రూర్ హేమంత్ పదవ తరగతి తన సమీప ప్రత్యర్థి దాసరి చరణ్ కుమార్ పై కేవలం మూడు ఓట్ల తేడాతో విజయాన్ని సాధించాడు. అలాగే డిప్యూటీ స్కూల్ పుపిల్ లీడర్ గా బాలుర విభాగం లో అజ్మీర సిద్ధార్థ 9వ తరగతి తన సమీప అభ్యర్థి కావటి సాయి తేజ పై 147 ఓట్ల ఆదిక్యతతో గెలుపొందాడు. బాలికల విభాగంలో అలుగోజు అద్వీత 9వ తరగతి తన సమీప అభ్యర్థి తెప్పల శాన్వి పై 24 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బి.శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేష్ భాను, డి. దినేష్ చందర్, డాక్టర్ బి.పవన్,టీజీబీ బ్యాంక్ మేనేజర్ భానుచందర్, కావ్య, మీనా గార్లు ఆద్యంతం ఈ నమూనా ఎన్నికలను పరిశీలించారు.

# టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' 2కే ర్యాలీ

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ, జూలై 10 (ప్రజాజ్యోతి):** మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి అజీమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పరిశుభ్రతలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దు

## తడి చెత్త సేకరణను 100 టన్నులకు పెంచాలి

## శానిటేషన్, అర్బన్ మలేరియా నివారణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):**నగర పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అర్బన్ మలేరియా విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో వెంటనే తొలగించాలని సూచించారు. వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్విన్ బిన్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనుల పురోగతిని వారానికోసారి సమీక్షకు సమర్పించాలని తెలిపారు. రానున్న 15 రోజుల్లో నగర పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు కనిపించేలా కృషి చేయాలని సూచించారు. త్వరలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) యూనిట్ సమర్థవంతంగా పనిచేయాలంటే ప్రతిరోజూ 100 టన్నుల తడి చెత్త సేకరించి డంప్‌యార్డుకు తరలించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇటీవల అమ్మవారిపేటలో ప్రారంభమైన 150 కేఎల్‌డీ సామర్థ్యం గల మల శుద్ధీకరణ కేంద్రానికి ప్రతిరోజూ మల వ్యర్థాలను క్రమబద్ధంగా తరలించాలని, నగరంలో అనధికారికంగా మల వ్యర్థాలను పారబోస్తున్న సెప్టిక్ ట్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకొని భారీ జరిమానాలు విధించాలని సూచించారు. వాటి కదలికలపై ఫీల్డ్ సిబ్బంది నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. అర్బన్ మలేరియా విభాగం పనితీరును సమీక్షిస్తూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. డ్రైన్లలో దోమల లార్వా నిర్మూలన కోసం స్ప్రేయింగ్, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వినియోగం, ఫాగింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ఆరోగ్య అధికారి డా. రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్, గోల్కొండ శ్రీను, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలే లక్ష్యం

## జూలై 29న వరంగల్‌లో భారీగా పాల్గొనాలని పిలుపు



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు కోసం చేపట్టనున్న జన జాగరణ యాత్ర పోస్టర్‌ను వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొంపెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జన జాగరణ యాత్ర జూలై 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రారంభమై, జూలై 29న వరంగల్ జిల్లాకు చేరుకుని, జూలై 30న యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జన జాగరణ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 29న వరంగల్‌లో నిర్వహించే యాత్రలో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘు, జిల్లా కార్యవర్గ సభ్యులు వివేకానంద్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, నవీన్, దేవరాజ్, అశోక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్

**వెంకటాపురం జూలై 10 (ప్రజాజ్యోతి)** :మండలంలో రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు చర్ల ఇసుక లారీలను పూర్తిగా నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు..గత నాలుగు సంవత్సరాలుగా చర్ల, వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసమై ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి తమ లక్ష్యం అని చెప్పుకునే అధికార పార్టీ ఎమ్మెల్యే వెంకట్రావు హామీలు మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టడానికి సరిపోతుందని విమర్శించారు.రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని,ఒక్క ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.రోడ్ల మరమ్మతులకు నిధులు ఎక్కడి వరకు వచ్చాయో ఎమ్మెల్యే మండల ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో చర్ల ఇసుక లారీలను వెంకటాపురం మీదుగా వస్తే చర్యలు తీసుకుంటానని ప్రకటించిన ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఎందుకు నీరు కారిపోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు."అసలే ములుగే నక్కపై తాటి పండు పడినట్లుగా"అసలే రోడ్లు బాగు లేకుండా ఉంటే పక్క జిల్లా లారీలు వేలాదిగా మండలంపై నుండి తరలించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఆర్ అండ్ బి శాఖ ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.మండలంలో 45 కిలోమీటర్లు ప్రధాన రహదారి ఇసుక లారీల రాకపోకల వల్ల గుంతలు మయంగా మారిందని,వర్షపు నీటితో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని,మండలంలో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు.అత్యవసర సేవలు,విద్యార్థులు,ఉద్యోగులు,వృద్ధులు,గర్భిణీలు,రోగులు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి నిత్యం నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతోపాటు రోడ్లు దుస్థితి,గుంతల వల్ల భద్రాచలం ఆర్టీసీ డిపోవారు బస్ సర్వీస్




లను నిలుపుదల చేసే ఆలోచనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలందరూ కలిసి వస్తే చర్ల ఇసుక లారీలను అడ్డుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను,మండల కమిటీ సభ్యులు కంఠం సత్యం,గుండమల్ల ప్రసాదు,బోగట విజయకుమార్,సాధన పెల్లి దేవి,సుహాసినిశీను,మాణిక్యం,కట్ట మహేశ్వర రావు,సత్యవతి,పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నాటుసారా,బెల్ట్ షాపులను నియంత్రించాలి

## ఎస్సైకి ఫిర్యాదు చేసిన మహిళా(ఐద్వా)బృందం

**వెంకటాపురం జులై 10 (ప్రజాజ్యోతి):**మండలంలో విచ్చలవిడిగా గ్రామాలలో నాటుసారా విక్రయాలు నియంత్రించాలని,నాటు సారా అమ్మకందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బెల్ట్ షాపులు ఎత్తివేయాలని శుక్రవారం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావుకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)బృందం ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు సాధన పెల్లి దేవి మాట్లాడుతూ..గ్రామాలలో నాటుసారా,బెల్ట్ షాపుల వలన అనేక కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని,సారాకు బానిసైన వారు మహిళలపై దాడులకు,ఆకృత్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ప్రధానంగా పేద కుటుంబాలు సారావలన రోడ్డు పాలవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బెల్ట్ షాపులు గుడి బడి అని తేడా లేకుండా ప్రతి సందులో ఒక బెల్ట్ షాపు అవతరించిందని,మహిళలు,విద్యార్థినులు రోడ్లపై నడవడానికి భయపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయని విమర్శించారు.ఐద్వా ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సార అమ్మకాలు,బెల్ట్ షాపుల వ్యవహారంపై మహిళలను చైతన్యవంతులు చేస్తామని ఎక్సైజ్ శాఖ,పోలీస్ శాఖ సమన్వయంతో సారా రహిత మండలంగా తీర్చిదిద్దే విధంగా తమ సంఘం కృషి ఉంటుందని పేర్కొన్నారు.ఈ బృందంలో మజ్జ సుహాసిని,సినిగిరి సత్యవతి,మడకం




పుష్ప,మడకం తిరుపతమ్మ,మడకం దేవి,సమ్మక్క,శ్యామల,రాజేశ్వరి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం.

## 7వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలానే ఆలోచనను మానుకోవాలి.

## భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్.

రఘునాథపల్లి, జూలై 10 ( ప్రజాజ్యోతి) పొదల లవకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం రోజురోజుకు అనేక సమస్యలతో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత, అధ్యాపకుల ఖాళీ పోస్టులు, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యార్థులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రధాన డిమాండ్లు.

రాష్ట్రంలో ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలానే ఆలోచనను మానుకోవాలి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. విద్యార్థి హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, ఆరోగ్య మరియు భద్రతా సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన బడ్జెట్ కేటాయించి విద్యా నాణ్యతను పెంచాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలను వేగవంతం చేయాలి.

పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక విద్యా సహాయ పథకాలు అమలు చేయాలి. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. వారి విద్య, ఉపాధి, సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో



ముందుకు రావాలని ఆయన అన్నారు . విద్యారంగ సమస్యలు తక్షణమే పరిస్కరించకపోతే సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐజిల్లా కమిటీ సభ్యుడు మనిత్ రాజ్ మానస మండల కార్యదర్శి గొడుగు రమేష్, మండల అధ్యక్షుడు సాయి నాయకులు అనీల్, సందీప్, కనుకరాజ్, అరుణ్, నగేష్, యశ్వంత్,రాకేష్ అఖిల్ పాల్గొన్నారు.

# ఓటర్ల సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వాజేడు, జులై 10, (ప్రజాజ్యోతి): మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీలో గల కొప్పుసూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ల సర్వేలో బిఎల్ఓ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కీలకమైన ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం ఒక్కరికి ఒకటే ఓటు, ఒక్కరికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉంటే వాటిని ఏరిపారేయడం, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్, వలస వెళ్లిన ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ సర్వే జరుగుతుందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఓటర్లు ఒక్క ఓటు హక్కును కూడా కోల్పోకుండా పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు దగ్గర ఉండి చూడాలని అన్నారు. అలాగే ఎస్ఐఆర్ ఓటర్ల సర్వేలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొరుమూరు సర్పంచ్ మడకం సుభద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి, రొడ్డ దారేలు, గారపు వెంకటేశ్వర్లు, సాధన పల్లి సుధీర్,



తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు చేయూత ఎమ్మెల్యే కడియం

**లింగాల గణపురం, జులై, 10 (ప్రజా జ్యోతి):-** మండలం లోని కుందారం గ్రామానికి చెందిన బోయిని కల్పన కి 2,00000 రెండు లక్షలు మరియు ఓరుగంటి కొమురమ్మ కు 1.50000 లక్ష యాభైవేలు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స వైద్యం కోసం వెళ్లగా పెద్దమొత్తంలో ఖర్చు అవుతుందని పరిస్థితిని ఎమ్మెల్యే



కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3.50000 మూడు లక్షల యాభైవేల విలువ గల ఎల్.ఓ.సి మంజూరు చేపించి పత్రాన్ని హనుమకొండ లోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా అద్యక్షుడు లొక్కుంట్ల ప్రవీన్ కుమార్, కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు అబ్బ సాయన్నలు వార్డు మెంబర్ జక్కుల రంజిత్ పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ - రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి): ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద "అరైవ్ అలైవ్ – రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం"తెలంగాణ రాష్ట్ర డిజిపి సూచనలమేరకు ములుగు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పీ నలువాల



రవీందర్, ములుగు సిఐ దారం సురేష్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు పాల్గొని వాహన దారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించాలి. కారును నడిపే డ్రైవర్‌తో పాటు ఇతర ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదు.అతి వేగంగా వాహనాలు నడప కుండా నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలి. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించ వద్దని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించవద్దని.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, పాదచారులు జీబ్రా క్రాసింగ్ ను వినియోగించి రహదారిని దాటాలి.వాహనం నడిపే ముందు దాని బ్రేకులు,లైట్లు, ఇతర భద్రతాపరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను పోలీసులు పూలు, శాలువాలతో సన్మానించి అభినందించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని,"వేగం కాదు..ప్రాణమే ముఖ్యం" సురక్షితంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండి (అరైవ్ అలైవ్)"అనే సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# చైర్మన్ ఎన్నిక

**చిట్యాల( ప్రజా జ్యోతి )** జూలై 10, మండలంలోని చల్లగరిగ గ్రామంలో శుక్రవారం నవార్ హ్యాండ్లూమ్స్ వీవర్స్ సొసైటీ చైర్మన్ మెరుగు సంపత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి ఎం రాణి శ్రీలక్ష్మి సీనియర్ ఇన్స్పెక్టర్ జిల్లా సహకార కార్యాలయం అనుమకొండ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించినట్లు వారు తెలిపారు.



ఎన్నికల్లో మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వీరిలో ఇద్దరు మహిళలు ఏడుగురు ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు ఎన్నికయ్యారు అనంతరం నూతన డైరెక్టర్లు సమావేశమై పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. చైర్మన్ మెరుగు సంపత్ కుమార్ ఉపాధ్యక్షుడు మెరుగు సమ్మయ్య కార్యదర్శి సామల రాజేందర్ కోశాధికారి దుబాసి నరసయ్య లకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ మెరుగు సంపత్ కుమార్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి చేనేత కార్మికుల సంక్షేమం,నేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులందరితో కలిసి పారదర్శకంగా కృషి చేస్తానని తెలిపారు.


# ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూలై 10,** మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన దాసరి శ్యామల లక్ష్మీపతి ల ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. 60 వేల నగదు తో పాటు అర్ధ తులం బంగారం,8 తులాల వెండి ఇంటిలో విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితురాలు దాసరి శ్యామల లక్ష్మీపతి తెలిపారు. జిల్లా కలెక్టర్, తాసిల్దారు లు ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి జులై** 11 నేడు శనివారం గణపురం, కొండాపూర్, చెల్పూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



# సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ జిల్లా, జూలై 10(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీలలో సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక ను సమర్ధవంతంగా రూపొందించి అమలు చేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలో సిటిజన్ క్లబ్ లో శుక్రవారం గ్రామపంచాయతీ––సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామాభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమగ్ర ఓటరు ఇంటింటి సర్వేలో సర్పంచ్ లు ముందుగా మీరు ఓటరు ఫారం నమోదు చేసి డిజిటల్సిజేషన్ చేయించుకోవాలని ,తద్వారా ప్రజల సందేహాలను కూడా నివృత్తి చేయగలరని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు రానున్న వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సూచనలు పాటిస్తూ పంట మార్పిడి పంటలు వేయాలని, నీటి తక్కువ వినియోగంతో పండించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. భూగర్భ జలాలను ఇంకిపోకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సభలను నిర్వహించి, పారదర్శకంగా ప్రణాళికలను రూపొందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,జడ్పి సీఈఓ రామ్ రెడ్డి,నర్సంపేట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి హర్షిత, ఆర్డీవో ఉమా రాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరుగుతేనే పట్టించుకుంటారా .

## గృహోపకరణాలను తాకితే విద్యుత్ షాక్.. భయాందోళనలో గంగాపూర్ గ్రామస్థులు

**బచ్చన్నపేట, జూలై 10:(ప్రజా జ్యోతి )** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇళ్లలోని గృహోపకరణాలను తాకితే విద్యుత్ షాక్ తగులుతుండటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్థుల కథనం ప్రకారం, కొన్ని రోజులుగా గ్రామంలో విద్యుత్ సరఫరాలో లోపాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, వాటర్ మోటార్, ఇనుప గేట్లు వంటి విద్యుత్‌కు అనుసంధానమైన వస్తువులను తాకితే షాక్ వస్తోందని చెబుతున్నారు. దీంతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలను ఉపయోగించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక లైన్‌మెన్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, “అలానే షాక్ వస్తుంది” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో విద్యుత్ వ్యవస్థను వెంటనే పరిశీలించి, ఎర్తింగ్, న్యూట్రల్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ తదితర సాంకేతిక లోపాలను సరిచేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని గ్రామస్థులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళన చేపట్టేందుకు కూడా సిద్ధంగా



ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు. పిట్టల సాయి కుమార్, జిల్లెల్ల వీరారెడ్డి, పిట్టల నర్సింహులు, ఎలికట్టే రాములు, గొపగోని నర్సింహులు, దొడ్డి రాజయ్య, పిట్టల బిక్షపతి, పిట్టల మమత,జిల్లెల్ల శారద, పిట్టల సురేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి:

## ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంత



**కేసముద్రం, జూలై 10(ప్రజాజ్యోతి):**విద్యారంగ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ మోడల్, హై స్కూల్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో విద్యారంగ సమస్యలు “ఎక్కడ వేసినా గొంగడి అక్కడే” అన్న చందంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. అదేవిదంగా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల పైగా స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. అదేవిధంగా 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసే ఆలోచనలు విరమించుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భూశెట్టి పవన్ కళ్యాణ్, సింగిని రణధీర్, రంజిత్, జి. నవీన్, ఎస్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం



**వెంకటాపురం,జూలై 10 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన విద్యాసంస్థల బంద్ శుక్రవారం వెంకటాపురం మండల వ్యాప్తంగా విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కొప్పుల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర హాస్టల్‌కు నూతన భవనం మంజూరు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో తాగునీరు,మరుగుదొడ్లు,ఫర్నిచర్,తరగతి గదులు,విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు,మహేందర్,జోష్,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో వైభవంగా ప్రారంభమైన చతుర్ద బ్రహ్మోత్సవాలు!



**ములుగు జులై 10 (ప్రజా జ్యోతి ):** ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో చతుర్ద బ్రహ్మోత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పూజారులు నిర్వహించిన విశేష పూజలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సకల జనులకు శుభం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని కమిటీ సభ్యులు అన్నారు. శనివారం వరకు జరిగే అన్ని కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్ , సర్పంచ్ ముడుతనపల్లి మోహన్ , వార్డు సభ్యులు , గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వైటీపీఎస్ టెండర్లను రద్దు చేయాలి

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీపీపీలో 19వ రోజు నిరసన




**గణపురం ప్రజాజ్యోతి జులై 11** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు నిర్వహణ విభాగాల ప్రైవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 19వ రోజు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపా రు. వైటీపీఎస్ ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడంతో పాటు ఉద్యోగుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఈర్యాతండాలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చెన్నారావుపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలం ఈర్యాతండాలో సాగుతున్న ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును స్థానిక గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను సంబంధిత బీఎల్వో లను కలెక్టర్ తీవ్రంగా మందలించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో, చెన్నారావుపేట తహసీల్దార్, మండల అధికారులు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలి

## నేతావత్ పాఠశాలకు హెన్కేల్ సంస్థ నుంచి అభివృద్ధి పనులు




**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బడుల్లో వసతుల కల్పన అత్యంత ఆవశ్యకమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయ అన్నారు.శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి బానోతు అనిల్ చొరవతో హెన్కేల్ జీటీసీ కంపెనీ పాఠశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మరిపెడ మండలం నేతావత్ పర్కల్ జాల్ తండా ప్రభుత్వ పాఠశాలకు బాత్రూం నిర్మాణంతో పాటుగా పేయింటింగ్,కంప్యూటర్, ప్రొజెక్టర్ ను బహుకరించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయ, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ హాఫీజ్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి అయిన అనిల్ సేవలను కొనియాడారు. అనంతరం కంపెనీ బృంద సభ్యుడు మహేంద్ర మాట్లాడుతూ.. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సమాజానికి సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు గీతాదేవి మేడం, ఏఏపీసి చైర్పర్సన్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశాంత్,కిషోర్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

## వర్షాభావంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన



**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి):** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టాలను తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించేందుకు ప్రత్యామ్నాయ పంటలు,పంట మార్పిడి విధానాలను అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్ సూచించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బాల్ని ధర్మారం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షాభావ పరిస్థితులపై ప్రత్యామ్నాయ పంటలు,పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పెసర్లు, కందులు,మినుములు,బొబ్బర్లు, జొన్నలు వంటి ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని సూచించారు.పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు దిగుబడులు,రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని వివరించారు. ఇరిగేషన్ శాఖ ఏఈఈ ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ,వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వ సూచనలను పాటిస్తూ నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించాలని,అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే సమగ్ర పంట నిర్వహణ, శాఖ అందిస్తున్న సేవలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జై. స్రవంతి,గ్రామ సర్పంచ్ జ్యోతి మధు బండ, రైతులు,గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులదే కీలక పాత్ర..

## గిరిపురంలో శిక్షణ కార్యక్రమం ముగింపు



**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం చివరి రోజుతో ముగిసింది.ఈకార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.పంచాయతీ రాజ్ చట్టాలు, స్థానిక పాలన,గ్రామాభివృద్ధి ప్రణాళికలు,ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.
అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిపురం సర్పంచ్ నీలా సైదులు, ట్రైనర్లు రామోజీ,ప్రణయ్,వెంకన్న, సుమన్,దేవయ్య,పంచాయతీ కార్యదర్శులు విజిత,రాజోద్దీన్,అశోక్, నేహా తరణం,సృజన,ఉమేష్,పావని, ఆపరేటర్లు ఉమా,ఉమేష్‌తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట జూన్ 10 (ప్రజా జ్యోతి)** ?చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కంజర్ల రాములు-యాకమ్మ దంపతుల పెద్ద కుమారుడు సాయిబాబు (48) హైదరాబాద్‌లో అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కందిక విజయ విక్టర్, వార్డు సభ్యులు ఇస్సాంపల్లి ఐలయ్య, పూల బాబు, సునీల్ కుమార్, సమ్మయ్య, రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్
## రూ.55 వేల నగదు స్వాధీనం
## మొబైళ్లు, వాహనాలు సీజ్



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి):** నగరంలోని ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్మాజిపేటలో విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. గిర్మాజిపేటకు చెందిన వస్త్రాల కళ్యాణ్ శర్మ నివాసంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.55,080 నగదు, 8 మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు, ఒక యాక్టివా ద్విచక్ర వాహనం, రెండు మోటార్‌సైకిళు మరియు ఒక ఆల్టో కారును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో వరంగల్‌కు చెందిన కోమటి రాజేందర్, వస్త్రాల కళ్యాణ్ శర్మ, హనుమకొండకు చెందిన పనుగంటి సంతోష్‌కుమార్, పరకాలకు చెందిన కొలనుపాక భాస్కర్, కొలనుపాక అఖిలేశ్వర్, దోనికాని కిరణ్, జఫర్‌గఢ్‌కు చెందిన కుక్కల ఎల్లస్వామి, మంచోజు భాస్కర్ ఉన్నారు. దాడి అనంతరం స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, ఇతర సామగ్రితో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్ పర్యవేక్షణలో ఎస్ఐ టి. వీరస్వామి మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

## వెంటనే పీఆర్సీ అమలు చేయాలి




**తొర్రూరు, జులై 10 ( ప్రజా జ్యోతి )** తొర్రూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోనిదంతాలపల్లి మండలంలోని వివిధ పాఠశాలలలో శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిపియూఎస్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు 51 శాతం పిఆర్సీ వెంటనే ప్రకటించాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సి పి ఎస్ ను వెంటనే రద్దు చేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో వెంటనే 190 జీవోను అమలుపరచాలని, కేజీబీవీ, ఎస్ ఎస్ఎ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని అందించి మినిమం టైం స్కేల్ ను అమలు చేయాలని పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే విడుదల చేయాలని , ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ కార్డ్ ల విషయంలో పారదర్శకత పాటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దశల వారి ఉద్యమంలో భాగంగా జులై 14 న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నా కు పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల పాల్గొనాలి కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, సంఘ బాద్యులు హరిబాబు, టి పి యు ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవామృతం తయారీపై రైతులకు అవగాహన

## సర్పంచ్ బుర్ర సుదర్శన్ చేతుల మీదుగా బయోడైజెస్టర్ పంపిణీ



**చెన్నారావుపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** రసాయన ఎరువులకు స్వస్తి పలికి, రైతులు సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలని బీసీఐ ప్రాజెక్టు ఎస్పీఓ ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సీపీఎఫ్ సంస్థ, బెటర్ కాటన్ (బీసీఐ) ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన పశువుల మూత్రం, పేడ, బెల్లం, పెరుగు వంటి సహజ సిద్ధమైన పదార్థాలతో జీవామృతాన్ని తయారు చేసుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.?అనంతరం జీవామృతం తయారీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన బయోడైజెస్టర్‌ను గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ చేతుల మీదుగా లబ్ధిదారుడైన రైతు మెరుగు రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గుర్రం రవి, మరపల వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవరెడ్డి, ప్రముఖులు మొర్రి కట్టయ్య, బర్ల యాకయ్య, మరాఠి ఉప్పలయ్య, కంచ యాదగిరి, శ్రీను, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ:కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, వీరయ్య, బొంత శ్రీనివాస్,రమేష్, నరసింహారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే

## బాధితుడి భూ సమస్యను తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నిన్నటి కార్యక్రమంలో ఒక బాధితుడు ఫోన్ ద్వారా తన భూ సమస్యను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, నేడు బాధితుడిని తన స్వగృహానికి పిలిపించుకొని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



నంతరం సంబంధిత శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డికి నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీనిధి కార్యక్రమం పురోగతిపై సమీక్ష సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**వరంగల్, జూలై 10(ప్రజాజ్యోతి):** శ్రీనిధి కార్యక్రమం అమలు, రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు సంబంధించిన అంశాలపై జిల్లా పరిషత్ సమావేశం హాలులో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు శ్రీనిధి ద్వారా అందించే రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శ్రీనిధి లక్ష్యాల సాధన, రుణాల మంజూరు, తిరిగి చెల్లింపుల పురోగతి, సంఘాల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,శ్రీనిధి జోనల్ ఆఫీసర్ ఎస్.ఎన్., ఆర్.ఎం. సైదిరెడ్డి, జెడ్ఎస్ఎస్ అధ్యక్షురాలు రజిత, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీ, ఏపీఎంలు, డీపీఎంలు, ఐబీ ప్రతినిధులు, మెప్మా డీఎంసీ, సీఓఎస్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

## సిపిఎం పార్టీ నాయకులపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

## సిపిఎం పార్టీ బహిరంగ చర్చకు సిద్ధం



**తొర్రూరు , జులై 10 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు పట్టణ కేంద్రంలో గోపాలగిరి రోడ్డులోని నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని... ఇండ్లను పంపిణీ చేయకుండా కాంగ్రెస్ పార్టీ కొంతమంది నాయకులు సిపిఎం పార్టీ నాయకుల పై అబండాలు వేస్తే సహించేది లేదని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ హెచ్చరించారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంచాలని దపాదఫాలుగా పలు రకాలుగా నిరసనలు ఉద్యమాలు చేసినప్పటికీ ఇదిగో రేపు అదిగో మాపు అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప ఇండ్లను పంచిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇండ్లను పంపిణీ చేయకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు సిపిఎం మండల పార్టీ నాయకులపై అభండాలు వేయడం కాదు మేము బహిరంగ చర్చకు సిద్ధం మీరు ఏరోజు బహిరంగ చర్చకు వస్తారో ఎక్కడ ప్లేస్ ఏర్పాటు చేస్తారో అక్కడికి వచ్చి ఎవరు డబ్బులు వసూలు చేశారో ఆధారాలతో సహా నిరూపించుకుందాం రండి అని సవాల్ విసిరారు. మేం గనక నోరు విప్పితే కొంతమంది మాజీ కౌన్సిలర్లు ప్రస్తుత కౌన్సిలర్లు కొంతమంది పార్టీల నాయకులను ప్రజలు తొర్రూరు నుండి తరిమి కొడతారని అన్నారు. ఇలాంటి అబండాలు వేయడం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ నాయకులపై పార్టీపై బురద జల్లడం మానుకొని తక్షణమే అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని హితవు పలికారు. అనుకోకుండా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ వరంగల్ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు అనుకోకుండా వచ్చిన సందర్భంగా సిపిఎం పార్టీ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమాలను గడిపిన జైలు జీవితాలను అతనికి తెలియజేసి తక్షణమే ఇండ్లను పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, డోనుక దర్గయ్య, నాయకులు కొత్త వెంకట్ రెడ్డి, శ్రీరంగం రాధ రామకృష్ణ, కోటగిరి సంతోష్, గడ్డల మల్లయ్య, ఎండి షమీనా, అమీనా, కుర్ర వరలక్ష్మి, శ్రీలత, దస్తరి భాగ్య, బండి వసంత, సౌజన్య, కళావతి, మునుకుంట్ల చెన్నమ్మ, పంపన శోభ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులోవిద్యాసంస్థల బంద్ విజయవంతం



**తొర్రూరు, జులై 10 ( ప్రజా జ్యోతి )** విద్యారంగ సమస్య ల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ తొర్రూర్ లో విజయవంతం అయ్యింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండి అమీర్, పీడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, పిడిఎస్యు మండల నాయకులు భానోత్ అంజన్ కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకులు తొర్రూర్ మండల కేంద్రం లోని అన్ని ప్రవేట్ పాఠశాల లు మరియు ప్రభుత్వం పాఠశాలలు,కళాశాలలు బంద్ చేపించారు. ఈ సందర్భంగా బందు మహేందర్, అమీర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఎం ఈ ఓ, డి ఈ ఓ, రెగ్యులర్ పోస్ట్ లను భర్తీ చేయాలనీ, ప్రభుత్వ మరియు సాంఘీక సంక్షేమ హాస్టల్ లలో దుస్తులు మరియు కాస్మోటిక్స్ అందించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లలో ఫీజుల దోపిడీ ని నియాంత్రించాలని తదితర డిమాండ్ లతో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పిలుపునివ్వడం జరిగిందని ఆ పిలుపు లో భాగంగా తొర్రూర్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని తెలిపారు. బంద్ కు సహకరించిన ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షం లో రాబోయే రోజుల్లో ఆందోళన లు తీవ్రతరం చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కార్యదర్శి మహేష్,ఆకాష్, పిడిఎస్ యు నాయకులు రాజేష్, ఏఐవైఎఫ్ నాయకులు అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల బంద్‌కు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు

## విద్య-వైద్య రంగాల పరిరక్షణకు రాజీలేని పోరాటాలు

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

**మరిపెడ,జూలై 10(ప్రజాజ్యోతి):** విద్య,వైద్య రంగాల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు.శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపునకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు.విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలే పేద,దళిత,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో పాఠశాలల విలీనంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని,గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాలు తగ్గితే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి,తాగునీరు,మరుగుదొడ్ల వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకులాల విస్తరణ పేరుతో సంక్షేమ హాస్టళ్లను బలహీనపరిచే చర్యలు సరికాదని,పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రతి విద్యా అవకాశాన్ని కాపాడాలని కోరారు.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.వైద్య రంగంపై మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది,మందులు,పరీక్షా పరికరాల కొరత కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు విజృంభించే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా పడకలు కూడా లేక రోగులను నేలపై పడుకోబెట్టిన పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు.వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ ఆచరణలో పేదలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు,



మండలాల్లో విద్యా, వైద్య రంగాల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు గడిచినా కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు.ప్రతి పాఠశాలలో ఉఉపాధ్యాయుల నియామకం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను అత్యవసరంగా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్,మాజీ జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్,పీడీఎస్‌యూ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన ప్రభుత్వ విప్

## ఎమ్మెల్యే డా రాంచంద్రు నాయక్

**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి):** మరిపెడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సర్ లో భాగంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియ,ఫారాల భర్తీ,ఓటర్ల వివరాల సేకరణ తీరును ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితత్వంతో ఉండేలా ప్రతి అర్హుడైన ఓటరిని నమోదు చేయాలని,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి అవసరమైన వివరాలను బీఎల్‌వోలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ సర్ ఇంచార్జి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి, గుగులోత్ రవి నాయక్,టౌన్ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,అలువాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి భిక్షపతి, కొంపెల్లి సురేందర్ రెడ్డి,గుండగాని వెంకన్న,బంక ప్రమోద్,కారంపూడి ఉపేందర్, మహేందర్,సలీం,అక్బర్,లక్ష్మణ్,గుంటి రవి,పర్వీన్,చీనా,గండి రమేష్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నోట్ బుక్స్,చాక్లెట్లను పంచుతున్న బండి రమేష్

## ఘనంగా రవి చంద్ర పుట్టిన రోజు వేడుకలు



**నర్సింహులపేట,జులై10(ప్రజా జ్యోతి ):** డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కుమారుడు, నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ నాయకుడు డిఎస్ రవిచంద్ర జన్మదిన వేడుకలు మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు నోట్ బుక్స్ లను,చాక్లెట్లను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని సామాజిక సేవా కార్యక్రమంలో ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ వార్డ్ సభ్యులు ఎండి మాదారు హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి మరియన్న

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన



**నర్సింహులపేట,జులై10(ప్రజా జ్యోతి ):**మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని వంతడపల,జయపురం,గోపాతండ గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి మరియన్న,సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీదేవి,నీటిపారుదల శాఖ ఇంజనీర్ గిరిధర్ లు శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు,పండ్లతోటలు,ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయాలని సూచించారు.పంటల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బాలు నాయక్,అజ్మీర రాజేందర్, విస్తరణాధికారులు మౌనిక,కళ్యాణి,శరత్ చంద్ర,రైతులు మందుల యాకుబ్,పోశాల శ్రీనివాస్,అల్వాల నవీన్ తదితరులు ఉన్నారు.

# కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు.. అధికారుల జోక్యం కోరుతున్న వెన్నారం కుటుంబం




**డోర్నకల్ జులై 10 ప్రజా జ్యోతి:-** డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన రాయల శ్యాంసుందర్ కుటుంబం కోతుల బెడదతో తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఇంటికి ఆనుకుని ఉన్న వేపచెట్టు కొమ్మలు ఇంటి వైపు విస్తరించి ఉండటంతో, ఆ చెట్టుపై నిత్యం కోతులు గుంపులుగా చేరి ఇంటి ఆవరణలో సంచరిస్తున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కోతులు పలుమార్లు కుటుంబ సభ్యులపై దాడి చేయడానికి యత్నించడంతో మహిళలు ఇంటి బయటకు రావడానికే భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని వారు వాపోయారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ జక్కుల కౌసల్య, గ్రామ కార్యదర్శి శివాజీ, అలాగే ఎంపీడీఓ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని శ్యాంసుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇంటి వైపు విస్తరించిన వేపచెట్టు కొమ్మలను తొలగించడంతో పాటు కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కూడా కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యత గా.. ఉన్నపుడే మార్పు సాధ్యం..

మన ఊరు.. మన బాధ్యత.
గంజాయి రహిత గ్రామాలే లక్ష్యం,
ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలి.



**నెల్లికుదురు జులై 10,( ప్రజా జ్యోతి):** ప్రతి పౌరుడు భాద్యతగా ఉండి తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించినప్పుడే సమాజంలో మార్పు సాధ్యమౌతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శభరీష్ అన్నారు. శుక్రవారం మండలం లోని పార్వతమ్మగూడెం గ్రామం లో అరైవ్ అలైవ్ కార్య క్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ ఏదల్ల పూలమ్మ తో పాటు స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు,దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందని అలాంటి యువత చెడు మార్గంలో పయనిస్తూ గంజాయి కి మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్ ను చేతులారా చెడ కొట్టుకుంటున్నారని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారే కాకుండా వెనకాల ఉన్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు నిర్లక్ష్యం గా వాహనాలు నడిపి కన్నవారికి, కట్టుకున్న వారికి, కడుపులో పుట్టిన వారికి శోకం మిగిలించడం క్షమించరాని నేరమాని అన్నారు శాంతి భద్రతల సమస్యలు తేలె త్తకుండా గ్రామాల్లో స్థానిక సర్పంచ్ లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో నేరాలను అరికట్టడంలో ప్రధాన పాత్ర వహించాలని సూచించారు ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు సర్పంచ్ లు ప్రశాంత్, వీరన్న, అశోక్,భాస్కర్, బాలకృష్ణ, లీలా దేవేందర్ రెడ్డి, ఉషా అశోక్, మమత ప్రశాంత్, జ్యోతి రామకృష్ణ, ఉప సర్పంచ్ లు నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్లకు అవగాహన కార్యక్రమం.




**బయ్యారం,జులై 10. ప్రజా జ్యోతి** తెలంగాణను క్రీడారంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఫిజికల్ డైరెక్టర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పిడి సునీత తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాలలో క్రీడా ప్రమాణాలు,ప్రత్యేక స్పోర్ట్స్ ఆన్ వీల్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ క్రీడా కార్యక్రమాలు ఫిజికల్ లిటరసీ మిషన్ స్కూల్ స్థాయి నుంచే క్రీడల పట్ల అవగాహన కల్పించడానికి,ప్రతిభను గుర్తించడానికి చక్రాలపై తెలంగాణ క్రీడా పరిజ్ఞానం,నూతన క్రీడా విధానం గురించి "క్రీడా విజ్ఞాన కార్యక్రమ శ్రేణి" ద్వారా సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పిఈటీ,ఫిజికల్ డైరెక్టర్స్ కి ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి క్రీడకు సంబందించిన ఒక మంచి వార్మప్ మొత్తం శరీరాన్ని సిద్ధం చేయగలదని,రక్త ప్రసరణ,శరీర ఉష్ణోగ్రతను పెంచడానికి అన్ని మోటార్ లక్షణాలను మెరుగుపరచడానికి మొత్తం క్రీడా ప్రదర్శన,వ్యాయామ సామర్థ్యం విద్యార్థులకు మెరుగుపరచడానికి సహాయపడుతుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు శ్రీనివాస్ ,సైదులు తెలిపారు.కూల్ డౌన్ వార్మప్ వలె ఇది కూడా తప్పనిసరి అని మెడిసిన్ బాల్ త్రోలు,ఓవర్‌హెడ్ త్రోలు,ఫార్వర్డ్ ఫేసింగ్ త్రో తదితర ఎక్సర్ సైజ్ చెయ్యాలని పిఈటీ లకు అవగాహన కల్పించారు.ఇది క్రీడా విజ్ఞానం,ఫిజికల్ లిటరసీ మిషన్ నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తుందని వారు తెలిపారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌ను, తనిఖీ చేసిన ఎంపీడీవో దీపిక.

**బయ్యారం,,జులై 10 ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మండల అభివృద్ధి అధికారి దీపిక శుక్రవారం సందర్శించారు.పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను సుదీర్ఘంగా తనిఖీ చేశారు.



మరుగుదొడ్లు,స్టాక్ గోదాము, వంటశాల,పాత్రల శుభ్రత వంటి అంశాలను పరిక్షించి,అవసరమైన సూచనలు చేశారు.ప్రతి రోజు విద్యార్థులకు సముచితమైన, శుభ్రతతో కూడిన భోజనం అందుతోందా అనే విషయంపై నేరుగా విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులు మరింత క్రమశిక్షణతో చదువుకోవాలంటూ ప్రోత్సాహమిచ్చారు.అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని, తరగతుల్లో బోధన పద్ధతులను, విద్యార్థుల హాజరును కూడా పరిశీలించారు.పాఠశాలలో ఉన్న కిచెన్ షెడ్,స్టాక్ రూమ్ వంటి మౌలిక వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపాల్ ధనరాజ్,ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల సంఘం ( జన జాగరణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు




**గూడూరు జూలై 10 ప్రజా జ్యోతి** జులై 12న మహబూబాబాద్ కి రానున్న యాత్ర గూడూరు మండల సిపిఎస్ ఉద్యోగుల సంఘం (ఖాజూఖాజుఖ) ఆధ్వర్యంలో జన జాగరణ యాత్ర గోడ పత్రికను ఈరోజు గూడూరు మండల కేంద్రంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి మహబూబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు స్థానిక ఎస్ టి ఓ అయిన రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంలో ఉన్న సౌలభ్యం కొత్త పెన్షన్ విధానంలో లేదని ఈ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని కాబట్టి సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ని పునరుద్ధరింపచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మీదుగా జరుగుతున్న జన జాగరణ యాత్ర జూలై 12 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు మహబూబాబాద్ జిల్లాకు చేరుకుంటుంది అని ఈ కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం (ఖాజూఖాజుఖ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎన్నో పోరాటాల ఫలితంగా ఫ్యామిలీ పెన్షన్ గ్రాట్యుటీ సాధించుకున్నామని, ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు గజ్జి మల్లయ్య గారు మాట్లాడుతూ ఇక్కడ హాజరైన ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు అధిక సంఖ్యలో రేపు జరగబోయే జన జాగరణ కార్యక్రమానికి హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విన్నపం చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డిటి కమల గారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చీరభిక్షపతి గారు ఓ పి ఎస్ ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి.



**లిడి సి సి బ్రాంచ్ మేనేజర్ తాడిశెట్టి శోభన్.** నెల్లికుదురు, జులై 10,(ప్రజా జ్యోతి): ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్గివుం డాలని డి సి సి బ్యాంక్ నెల్లికుదురు శాఖ మేనేజర్ తాడిశెట్టి శోభన్ సూచిం చారు.శుక్రవారం మయూరి మండల సమాఖ్య కార్యా లయంలో నెల్లికుదురు శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత అవ గాహన సదస్సు నిర్వహిం చారు.ఈ కార్యక్ర మంలో మేనేజర్ శోభన్ మాట్లా డుతూ,ప్రజలకు బ్యాంక్ ఖాతా, పొదుపు ప్రతి ఒక్క రు కల్గివుండాలన్నారు.ఎస్ హెచ్ జి రుణాలను మహిళా సంఘాలకు ప్రాముఖ్యత, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, కే వై సి, రి కే వై సి, బ్యాంక్ ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యలపై అవగహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం నరేంద్ర కుమార్ ముఖ్య అతిధిహాజరై మహిళా సంఘాల సభ్యులకు వివిధ రకాల రుణాలపై అవగాహనా కల్పించారు. ప్రజలు బ్యాంకింగ్సేవలను సద్వినియోగం చేసుకుని పొదుపు అలవాటు పెంపోందించుకోవాలని, ప్రభుత్వ భీమా పథకాలలో చేరి ఆర్థిక భద్రతను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫిసర్ కురుమ మణిరత్నం, సి సి రాపాక నవీన్, ఎడ్ల రమేష్ మహిళా సంఘంల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కు ఓదార్చిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్.ఆర్థిక సాయం అందించారు..



**గూడూరు జూలై 10 ప్రజా జ్యోతి** గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు లిఎండి హుస్సేన్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన లిగూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ . వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. వార్డు మెంబర్లు. ఇనుముల యాకాంబరం. పత్యం వెంకన్న. వాంకుడోత్ శ్రీను. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల రామచంద్రు.తంగళ్ళపల్లి సునీల్. ఎలమందల శ్రీను. మండల శ్రీను. నాగెల్లి వీరస్వామి. పాపాని శ్రీనివాస్. పంజరబోయిన శీను. వాంకుడోత్ సోమన్న. హెచ్ మనోజ్. షాజహాన్. బెజ్జం మధుకర్. బెజ్జో వెంకటేష్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## జీతం డబ్బులతో పాఠశాలకు స్మార్ట్ టీవీ విరాళం ఇచ్చిన

సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్



**పెద్దవంగర జులై 10 (ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలోని వీరాూ పెద్ద వంగర ఠ రోడ్ పాఠశాల విద్యార్థుల డిజిటల్ విద్య కోసం పెద్దవంగర గ్రామ సర్పంచ్ శ్రీమతి ముద్దసాని పారిజాత సురేష్ గొప్ప ఉదారతను చాటుకున్నారు. ఆమె తన గౌరవ వేతనం (జీతం) డబ్బులు రూ. 15,000 విలువ చేసే ఒక స్మార్ట్ టీవీని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్తో కలిసి మండల విద్యా శాఖాధికారి (వీజూ) శ్రీ దీ. శ్రీనివాస్ ఈ స్మార్ట్ టీవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన, సాంకేతికతతో కూడిన డిజిటల్ విద్యను అందించాలనే ఉద్దేశంతోనే తన సొంత జీతం లో నుండి కేటాయించి ఈ టీవీని బహుకరించినట్లు తెలిపారు. అనంతరం వీజూ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం సర్పంచ్ చేసిన ఈ సాయం ఎంతో అభినందనీయమన్నారు. ఈ డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యార్థులు దృశ్య శ్రవణ పద్ధతిలో పాఠాలను సులభంగా నేర్చుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని సర్పంచ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదింటి కలలు సాకారం

మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**కేసముద్రం, జూలై 10(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇంటితో పేదింటి కలలు సహకారమయ్యాయని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళు మంజూరు చేసి వారి కలలను సహకారం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులచే నిర్మించబడిన ఇందిరమ్మ గృహ ప్రవేశంలో మార్కెట్ చైర్మన్, గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, జిల్లా రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులను మార్కెట్ చైర్మన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, నిర్మాణంలో సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, గండి శ్రీదేవి శ్రీనివాస్, జల్లే లచ్చయ్య, కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు భూక్య రాంచంద్రు నాయక్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీతం డబ్బులతో పాఠశాలకు స్మార్ట్ టీవీ విరాళం ఇచ్చిన

సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్



**పెద్దవంగర జులై 10 (ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలోని వీరాూ పెద్ద వంగర ఠ రోడ్ పాఠశాల విద్యార్థుల డిజిటల్ విద్య కోసం పెద్దవంగర గ్రామ సర్పంచ్ శ్రీమతి ముద్దసాని పారిజాత సురేష్ గొప్ప ఉదారతను చాటుకున్నారు. ఆమె తన గౌరవ వేతనం (జీతం) డబ్బులు రూ. 15,000 విలువ చేసే ఒక స్మార్ట్ టీవీని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్తో కలిసి మండల విద్యా శాఖాధికారి (వీజూ) శ్రీ దీ. శ్రీనివాస్ ఈ స్మార్ట్ టీవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన, సాంకేతికతతో కూడిన డిజిటల్ విద్యను అందించాలనే ఉద్దేశంతోనే తన సొంత జీతం లో నుండి కేటాయించి ఈ టీవీని బహుకరించినట్లు తెలిపారు. అనంతరం వీజూ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం సర్పంచ్ చేసిన ఈ సాయం ఎంతో అభినందనీయమన్నారు. ఈ డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యార్థులు దృశ్య శ్రవణ పద్ధతిలో పాఠాలను సులభంగా నేర్చుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని సర్పంచ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# ప్రక్రియను వేగవంతం చేసి పారదర్శకంగా నిర్వహించాలి...

2002 ఓటర్ల జాబితా నిబంధనను తొలగించాలని డిమాండ్..
ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచన..
గడువును మరో నెల రోజులు పొడిగించాలని విజ్ఞప్తి..
విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి రెడ్యానాయక్..



**కురవి, జూలై 10 (ప్రజాజ్యోతి)** (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో అధికారులు ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్ చేశారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లను మాత్రమే తొలగించేలా నిజాయితీతో ప్రక్రియ కొనసాగించాలని ఆయన సూచించారు.శుక్రవారం కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2002 ఓటర్ల జాబితా ఆధారంగా బంధువుల వివరాలు సమర్పించాలనే నిబంధనను పూర్తిగా తొలగించాలని కోరారు. ఈ నిబంధన వల్ల సాధారణ ప్రజలు, ముఖ్యంగా కొత్తగా వివాహమైన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి వివరాలు నమోదు చేయాలని,కొందరు బీఎల్ఓలు ఓటర్ల వద్దకు వెళ్లకుండా ఫారాలను ఇచ్చి వారితోనే నింపిస్తున్నారని, దీంతో నిరక్షరాస్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ాౢ×= ప్రక్రియ ముగింపు గడువు సమీపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు కనీసం 20 శాతం నమోదు కూడా పూర్తికాలేదని, అందువల్ల గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని అధికారులను కోరారు. కొత్తగా వివాహమైన మహిళల నుంచి వారి తల్లిదండ్రుల 2002 ఓటర్ల జాబితా వివరాలు కోరడం ఆచరణలో ఇబ్బందికరమని, వారి అత్తమామల వివరాలను పరిగణనలోకి తీసుకుని నమోదు చేసే అవకాశం కల్పిస్తే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని సూచించారు.అదేవిధంగా బీఎల్ఓలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసేలా ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రెడ్యానాయక్ కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య,మండల మాజీ అధ్యక్షుడు ముండ్ల రమేష్,కురవి ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజు నాయక్, మండల నాయకులు నూతక్కి సాంబశివరావు, భోజు నాయక్,పెద్ది వెంకన్న,సంగెం భరత్, సర్పంచులు భూక్య శోభన్,బాదావత్ వీరన్న, నాయకులు బీకోజి నాయక్,ఇరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పథకాలకు కోర్టు బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకాల చట్టబద్ధతపై తెలంగాణ హైకోర్టు తీవ్ర సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అసెంబ్లీ ఆమోదం లేకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా వందల, వేల కోట్ల ప్రజాధనాన్ని ఏ విధంగా పంపిణీ చేస్తారని న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ నిలదీశారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు.న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ఆధారంగా ఈ విచారణ సాగింది. చట్టసభ ఆమోదం లేకుండా కేవలం 8 జీవోల ఆధారంగా ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246ల ఉల్లంఘన కిందికే వస్తుందని వాదించారు. చట్టపరమైన నిబంధనలు, శాసనసభ పర్యవేక్షణ లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, ఈ పథకాలకు సంబంధించిన జీవోలను రద్దు చేయాలని కోరారు.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ ప్రాధాన్యతలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒకవైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని, నిధుల సమీకరణ కోసం ప్రభుత్వ భూములను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోర్టు గుర్తు చేసింది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందడం లేదని, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణకు సంబంధించిన పరిహారాలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని న్యాయస్థానం ఎత్తిచూపింది.రాష్ట్రం అప్పుల్లో ఉండి, కనీస చెల్లింపులు చేయలేని పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు, మిగులు బడ్జెట్ ఉంటే సంక్షేమ పథకాలు లేదా ఉచితాలు ఇవ్వడంలో తప్పు లేదని, కానీ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని కోర్టు హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 13,484 కోట్లు ఖర్చు చేసినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇంత భారీ మొత్తాన్ని వెచ్చిస్తున్నప్పటికీ, పర్యవేక్షణ లోపం వల్ల అనర్హుల చేతుల్లోకి నిధులు వెళ్తున్నాయని ఆరోపించారు. కాగ్ నివేదికల ప్రకారం.. సుమారు రూ. 90 కోట్లు అనర్హుల పాలయ్యాయని కోర్టుకు సమర్పించిన నివేదికల్లో పేర్కొన్నారు.అయితే, ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ ఈ వాదనలను తోసిపుచ్చారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతతోనే ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగానే ఉందని, పేదల సంక్షేమాన్ని విస్మరించలేమని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలను విన్న హైకోర్టు, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే, దీనిపై సమగ్ర వివరణ ఇవ్వడానికి ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది.ఎన్నికల్లో లబ్ధి పొందడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ఉచిత పథకాలను ఎరగా వేస్తున్నాయనే విమర్శలు వ్యూహాత్మకంగా వినిపిస్తున్న తరుణంలో, హైకోర్టు ఈ అంశాన్ని చట్టబద్ధత కోణంలో ప్రశ్నించడం అత్యంత ప్రాధాన్యతను సంతరింపజేసుకుంది. మరి ప్రభుత్వం చట్టసభ ఆమోదం అంశంపై న్యాయస్థానానికి ఎలాంటి వివరణ ఇస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవం.

**జయశంకర్ భూపాలపల్లి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. రమేష్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపల్ నరసయ్య ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు ప్రముఖ పాత్ర వహిస్తాయి విద్యార్థులు ప్రతి ఒక్కరూ మీ ఇంటిలో మొక్కలు నాటించాలి వాటిని పరిరక్షించాలి

# ప్రభుత్వ పాఠశాలల్లో డీఈడీ అభ్యర్థులకు అవకాశం కల్పించాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

**మహబూబాబాద్,జూలై10(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీలో డీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులకుఅవకాశం కల్పించాలనికోరుతూశుక్రవారంమహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు పలువురు డీఈడీ అభ్యర్థులువినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో వారు పేర్కొంటూ..గతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోడీఈడీఅభ్యర్థులకుఅవకాశంకల్పించినవిషయాన్నిగుర్తుచేశారు.ప్రస్తుతం ఖాళీల భర్తీ ప్రక్రియలో కూడా అదే విధానాన్ని అమలు చేసి డీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.ఇటీవల ప్రభుత్వం విడుదల చేసినమార్గదర్శకాలనుపునఃపరిశీలించి, డీఈడీఅభ్యర్థులకుకూడాసమానఅవకాశాలు కల్పించేలా చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నిరుద్యోగ డీఈడీ అభ్యర్థులు మాట్లాడుతూ..తమసమస్యనుప్రభుత్వంసానుకూలంగాపరిశీలించితగిననిర్ణయంతీసుకోవాలనికోంారు.ఈకార్యక్రమంలో భవానీ, అశ్విని,విజయ తదితర డీఈడీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్.



**బయ్యారం,జులై 10. ప్రజా జ్యోతి** బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ నాగరాజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ అమలు, వసతి గృహ నిర్వహణను పరిశీలించారు. స్టోర్‌రూమ్,వంటశాల,డైనింగ్ హాల్, డార్మిటరీలు,మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యాలు,పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశుభ్రత, నిర్వహణ,విద్యార్థుల సంక్షేమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్ బాబు,ఉపాధ్యాయులు బి.హీరాసింగ్, బి. శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. వీరు,బి.రవి,కృష్ణవేణి,కాంతారావు,వెంకటేశ్వర్లు,అంజయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు కింద గంధంపల్లి గ్రామం ఎంపిక.

తాసిల్దార్ నాగరాజు



**బయ్యారం,,జులై 10. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గంధంపల్లి రెవెన్యూ గ్రామంలో సుమారుగా 500 ఎకరాలు సాగు రైతులు ఉన్నట్లు తాహశీల్దార్ నాగరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద గంధంపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. సాగు రైతులు భూ రీ సర్వే ను ప్రారంభించి అసలైన సాగుదారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.శుక్రవారం గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సాగు రైతుల భూ రీ సర్వే పనులను ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు, రైతు భరోసా పండించిన పంటకు బోనస్,ఇవ్వడం జరుగుతుందని,ధరణి స్థానంలో భూ ఆధార్ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.దానిలో భాగంగా రైతు భూముల రీసర్వే పనులు ఉపయోగించుకోవాలని రైతులను కోరారు.రైతులందరూ ఒకరికొకరు సహకరించుకొని భూరి సర్వేలో గెట్టు తగాదాలు లేకుండా ముందస్తుగా సామరస్య వాతావరణంలో రెవెన్యూ అధికారులకు సహకరించి సర్వే పనులు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ శివయ్య,ఆర్ఐలు సందీప్,ఉపేందర్,జిపిఓ లు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలి.



**బయ్యారం,,జులై 10. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాల్సిన అవసరంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి ఎం.విజయకుమారి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల దృష్ట్యా రైతులు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలు,ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు.కొత్తపేట గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ రైతులకు సమయోచితంగా అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెద్ద చెరువులో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత పరిస్థితులను రైతులకు వివరించి అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. రాజు,నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో పేదింటి కలలు సాకారం

మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**కేసముద్రం, జూలై 10(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇంటితో పేదింటి కలలు సహకారమయ్యాయని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి కలలను సహకారం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులచే నిర్మించబడిన ఇందిరమ్మ గృహ ప్రవేశంలో మార్కెట్ చైర్మన్, గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, జిల్లా రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులను మార్కెట్ చైర్మన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, నిర్మాణంలో సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, గండి శ్రీదేవి శ్రీనివాస్, జల్లే లచ్చయ్య, కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు భూక్య రాంచంద్రు నాయక్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి అండగా సీఎం సహాయనిధి...

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..
మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమా -నాగేశ్వరరావు.




**కేసముద్రం,జూలై 10 (ప్రజాజ్యోతి):** పేదవాడికి అండగా, కష్టంలో అండగా సీఎం సహాయ నిధి అందజేయడం జరుగుతుందని కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ -నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ )పోరిక బలరాం నాయక్ సహకారంతో మంజూరి అయిన కొడారి మల్లమ్మ రూ.28 వేలు, లింగాల సంధ్య రూ.40 వేలు, దర్శనం సాయిలు రూ.33 వేలు, మారగాని మంజుల రూ.31 వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆపదలో ఉండి ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయాన్ని ఇది ఎంతో ఆసరాగా నిలుస్తుంది అన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ ధరావత్ కిషోర్,ధన్నసరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, వేం అజిత్ రెడ్డి, నర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ,మైక్ సెట్ ను అందజేస్తున్న చందు వెంకన్న కుటుంబ సభ్యులు

కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి



**నర్సింహులపేట,జులై10(ప్రజా జ్యోతి )**ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని జయపురం గ్రామ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు వీరారెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని జయపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చందు కొమరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎక్సైజ్ ఎస్ఐ చందు వెంకన్న ప్రాథమికోన్నత పాఠశాలకు సాంస్కృతిక కార్యక్రమాలకు,పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడేలా రూ.10వేల విలువ గల సౌండ్ సిస్టమ్ మైక్ సెట్ ను వితరణ చేశారు.ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.ఈ సందర్భంగా చందు వెంకన్న కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుక్క వేణు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి వెంకటయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మందుల ఉపేంద్ర,ఎండి జాఫర్, ఉపాధ్యాయుల బృందం సతీష్, సంధ్య,వెంకన్న,రామస్వామి, నాగరాజు,చిట్టి తదితరులు పాల్గొన్నారు.